ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ నిజాయితీ

సెల్‌ఫోన్ అందిస్తున్న నరేష్

సత్తుపల్లి టౌన్, జనవరి 5 : సత్తుపల్లి ఆర్టీసీ డిపోలోని బస్సులో ఓ ప్రయాణీకురాలు పోగొట్టుకున్న రూ.50 వేల విలువైన సెల్‌ఫోన్‌ను అందించి నిజాయితీ చాటుకున్నారు ఆర్టీసీ డిపోలోని విజిలెన్స్ కానిస్టేబుల్ కె.నరేశ్. హైదరాబాద్ నుంచి సత్తుపల్లికి ఏసీ రాజధాని బస్సులో దమ్మపేట మండలం నాగుపల్లికి చెందిన పోల్కంపల్లి కవిత సత్తుపల్లిలో బస్సు దిగుతున్న సమయంలో గురువారం తన మొబైల్‌ను పోగొట్టుకుంది. బస్సు గ్యారేజీ లోపలకి వచ్చే సమయంలో తనిఖీ చేసిన విజిలెన్స్ కానిస్టేబుల్ నరేశ్ సీటు మీద వీవో మొబైల్ ఉండటం గమనించాడు. మొబైల్ పోగొట్టుకున్న విషయాన్ని గమనించిన ప్రయాణీకురాలు తన ఫోన్‌కు ఫోన్ చేయగా విజిలెన్స్ కానిస్టేబుల్ నరేశ్ ఫోను తీసి తన వద్దనే ఉందని, టికెట్‌తో సహా వచ్చి తీసుకోవాలని చెప్పారు. ప్రయాణీకురాలి సోదరుడు, కొందరు బంధువులు సత్తుపల్లి డిపోకు రావడంతో ఏడీసీలు పీవీ.రావు, జి.బాలస్వామి సమక్షంలో విజిలెన్స్ కానిస్టేబుల్ ఆ ఫోన్‌ను వారికి అప్పగించారు.

పేకాట స్థావరంపై దాడి

సత్తుపల్లి రూరల్, జనవరి 5 : పేకాట స్థావరంపై సత్తుపల్లి పోలీసులు శుక్రవారం దాడిచేసి పలువురిపై కేసులు నమోదు చేశారు. సీఐ మోహన్‌బాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గౌరిగూడెం గ్రామంలో ఎంఆర్ గార్డెన్స్ వెనుక గల తోటలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు దాడిచేసి 9 మంది జూదరులను, రూ.85,360 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్సై శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై..

కల్లూరు, జనవరి 5 : మండలంలోని బత్తులపల్లి, బోడిమెల్ల, హనుమాతండా గ్రామాల్లో శుక్రవారం ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్ దాడులు నిర్వహించి నాటుసారా తయారుచేస్తున్న ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. వారిని కల్లూరు తహసీల్దార్ సాంబశివుడు వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. దాడుల్లో సిబ్బంది నాగరాజు, విల్సన్, విజయ్, నరసింహ పాల్గొన్నారు.

చింతకాని: దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో గణేశ్

ఖమ్మం రూరల్ : దరఖాస్తులను పరిశీలిస్తున్న శ్రీరాం

సత్తుపల్లి: రేజర్ల గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

దరఖాస్తులన్నీ ఆన్‌లైన్

చింతకాని, జనవరి 5: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలను స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేస్తున్నామని ఖమ్మం ఆర్డీవో జీ గణేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగులవంచ, రామకృష్ణాపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలను ఆర్డీవో సందర్శించారు. తహసీల్దార్ ఎన్ రమేశ్, ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

మధిర, జనవరి 5: ప్రజాపాలనలో భాగంగా మధిర నియోజకవర్గంలో నిర్వహించిన గ్రామసభల ద్వారా శుక్రవారం నాటికి 75 వేల దరఖాస్తులను స్వీకరించామని ఖమ్మం ఆర్డీవో, మధిర ప్రజాపాలన ప్రత్యేక అధికారి జీగణేశ్ తెలిపారు. నియోజకవర్గంలోని బోనకల్లు, మధిర, చింతకాని, ఎర్రుపాలెం మండలాల్లో ఆయన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేకాధికారులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరిగిందన్నారు. తహసీల్దార్లు పున్నం చందర్, బయ్యవరపు అశోక్, వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సిలార్‌సాహేబ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, స్పెషలాఫీసర్ దేవమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మధిర, జనవరి 5: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 22 వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత ప్రారంభించారు. వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత, కౌన్సిలర్లు అప్పారావు, మల్లాది సవిత, మల్లాది వాసు, కట్టా గాంధీ, మునుగోటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్ఐ రాము, మున్సిపల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైరాటౌన్, జనవరి 5 : ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. స్థానిక 14వ వార్డులో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ డి.కరుణాకర్‌రెడ్డి, ఎంఈవో వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్, జనవరి 5: ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు అందజేసిన ప్రతి దరఖాస్తుదారుడికి రశీదు ఇవ్వాలని పాలేరు నియోజకవర్గం స్పెషలాఫీసర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరాం అన్నారు. శుక్రవారం పెద్దతండా, ఏదులాపురం పంచాయతీ పరిధి వరంగల్ క్రాస్‌రోడ్‌లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ పీవీ రామకృష్ణ, మండల స్పెషలాఫీసర్ బీ జ్యోతి, ఎంపీవో రాజారావు, అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

కూసుమంచి, డిసెంబర్ 5: మండలంలోని గట్టుసింగారం గ్రామసభలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. గ్రామసభలో తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ ఖాదర్‌బాబా, ఎంపీటీసీ తిరుపతమ్మ, ఏవో వాణిణీ, ఎంపీవో రామచంద్రరావు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, జనవరి 5: మండలంలోని తెట్టెలపాడు, కేశ్వాపురం, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లిలో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి విజయనిర్మల, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, జనవరి 5: మండలంలోని రేమిడిచర్ల, జమలాపురం, భీమవరం, తక్కెళ్లపాడు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జడ్పీటీసీ శీలం కవిత, స్పెషలాఫీసర్ వేణుమనోహర్, తహసీల్దార్ ఎం ఉషాశారద, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలక్ష్మి, సర్పంచ్‌లు పురుషోత్తంరాజు, మూల్పూరి స్వప్న, శీలం జయలక్ష్మి, కూరపాటి సుందరమ్మ, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కారేపల్లి,జనవరి 5 : మాదారం, ఉసిరికాయలపల్లి, గేటురేలకాయలపల్లి, జైత్రాంతండా గ్రామపంచాయతీల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. నియోజకవర్గ ప్రత్యేకాధికారి అజయ్‌కుమార్ పరిశీలించారు. తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ కె.లక్ష్మిల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు.

కొణిజర్ల, జనవరి 5 : కొణిజర్ల గ్రామసభలో సర్పంచ్ సూరంపల్లి రామారావు, తహసీల్దార్ తాఫీజ్‌హుసేసన్, ఎంపీడీవో మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, జనవరి 5 : ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు అందించిన అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం ఆమె పట్టణంలోని 20వ వార్డు, రేజర్ల గ్రామసభల్లో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అర్హులకు అందుతాయని, ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల ప్రభాకర్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, మందపాటి పద్మజ్యోతి, కమల్‌పాషా, మందపాటి రవీందర్‌రెడ్డి, భరత్, రాయల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, జనవరి 5 : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం వేంసూరు గ్రామపంచాయతీలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఎ.రాజు, ఉప తహసీల్దార్ కరుణశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిరంజీవి, ఎస్సై వీరప్రసాద్, సర్పంచ్ ఫైజుద్దీన్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, జనవరి 5 : ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాపాలన గ్రామసభల ప్రత్యేక అధికారులు తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి అన్నారు. కుర్నవల్లి, రామానుజవరం, లక్ష్మీపురం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో వారు మాట్లాడారు. సర్పంచ్‌లు అయిలూరి లక్ష్మి, శీలం కోటారెడ్డి, ఓబుల సీతారామిరెడ్డి, ఎంపీటీసీలు అన్నెం కళావతి, శీలం శివపార్వతి, అధికారులు పాల్గొన్నారు.

పెనుబల్లి, జనవరి 5 : బయ్యన్నగూడెం, గంగిదేవిపాడు గ్రామాల్లో అధికారులు శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. పెనుబల్లిలో జరుగుతున్న గ్రామసభలను సర్పంచ్ తేజావత్ తావునాయక్, తహసీల్దార్ గడ్డం ప్రతాప్ పరిశీలించారు.

బాల్‌బ్యాడ్మింటన్ జాతీయ పోటీలకు ఎంపిక

ఉపేంద్ర, మధులత

బోనకల్లు, జనవరి 5: జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు మండలానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. గత నెల 24, 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని హిందూస్థాన్ ఎరోనాటికల్ లిమిటెడ్‌లో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ మహిళా, పురుషుల విభాగంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో బోనకల్లు గ్రామానికి చెందిన పురుషుల విభాగం నుంచి బీ ఉపేంద్ర, మహిళా విభాగం నుంచి రాష్ట్ర వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో టెన్త్ చదువుతున్న కే మధులత ఎంపికయ్యారని బాల్‌బ్యాడ్మింటన్ కోచ్ అమరేషు లింగయ్య శుక్రవారం తెలిపారు. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో జరిగే సీనియర్ జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులను బాల్‌బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, రామచంద్ర చంద్రరాజు, రేజర్ల సురేశ్, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

శివాలయంలో చోరీ

చింతకాని, జనవరి 5: మండలంలోని బస్వాపురంలోని శివాలయంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. హుండీలో ఉన్న సుమారు రూ. 60వేలు, రూ.40వేలు విలువైన సౌండ్ సిస్టమ్ గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై ఆలకుంట రాజేందర్, క్లూస్ టీం బృందం సందర్శించారు. ఆర్ మోహన్ రావు ఫిర్యాదుతోకేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

స్వాతంత్ర్య యోధురాలు వెంకటరావమ్మ మృతి

ఎర్రుపాలెం, జనవరి 5: మండలంలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధురాలు తలపురెడ్డి వెంకటరావమ్మ(92) గురువారం రాత్రి మృతిచెందారు. ఆమెకు ఐదుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు.

సండ్రను సన్మానిస్తున్న కట్టా అర్లప్ప కుటుంబ సభ్యులు

కార్యకర్తలకు అండగా ఉంటా: సండ్ర

కల్లూరు, జనవరి 5 : పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, తనతో పాటు పార్టీ కూడా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. జీడీబీపల్లిలో శుక్రవారం జరిగిన వేడుకల్లో ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు సండ్రను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలెపు రామారావు, కాటంనేని వెంకటేశ్వరరెడ్డి, గొర్ల సంజీవరెడ్డి, చల్లగుళ్ల కృష్ణయ్య, బోబోలు లక్ష్మణరావు, కృష్ణ, రామకృష్ణ, సూర్యనారాయణ, కొరకొప్పు ప్రసాద్, కమ్లీ, వెంకటేశ్వరరావు, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్, జనవరి 5 : నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు వల్లభనేని పవన్ వేణు ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, పెనుబల్లి ఎంపీపీ లక్కినేని అలేఖ్య, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్, జనవరి 5 : తుంబూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వద్దె వెంకటేశ్వరరావు మాతృమూర్తి అనసూయమ్మ ఇటీవల మృతిచెందారు. ఆమె కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం పరామర్శించారు.

5వ తరగతిలో ప్రవేశానికి ఆహ్వానం

ఎర్రుపాలెం, జనవరి 5: సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి అర్హులైన నాల్గోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎర్రుపాలెం సాంఘీక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 6 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

17 నుంచి ఉచిత శిక్షణ

రఘునాథపాలెం, జనవరి 5 : ఖమ్మం టేకులపల్లి మహిళా ప్రాంగణంలో 13-21 ఏండ్ల మధ్య గల బాలికలకు ఈ నెల 17వ తేదీ నుంచి టైలరింగ్, కంప్యూటర్ కోర్సులకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వసతి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు 10వ తేదీలోగా దరఖాస్తు అందజేయాలన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వేముల శ్రీను కుటుంబానికి పరామర్శ

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ముదిగొండ, జనవరి 5: మండలంలోని చిరుమర్రి గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ వేముల శ్రీను ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శుక్రవారం చిరుమర్రిలోని శ్రీను నివాసానికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత శ్రీను చిత్రపటానికి నివాళి అర్పించారు. సంస్మరణ సభలో మాట్లాడారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు లింగాల రవికుమార్, పోట్ల ప్రసాద్, జక్కర్, ఓటుగంటి నాగేశ్వరరావు, దారా రాము, బంక మల్లయ్య ఉన్నారు.

నివాళులర్పించిన పాలకవర్గం

ఖమ్మం అగ్రికల్చర్: నివాళి అర్పిస్తున్న చైర్మన్. పాలకవర్గ సభ్యులు, అధికారులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 5 : ఇటీవల గుండెపోటుతో మరణించిన డీసీసీబీ డైరెక్టర్ వేముల శ్రీనివాసరావు సంస్మరణ సభ శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి హాజరైన డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పాలకవర్గం సభ్యులు, బ్యాంకు అధికారులతో కలిసి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. అనంతరం డీసీసీబీ 2024 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు, సీఈవో అబ్దుల్ ఉర్ రహమాన్, జీఎంలు, డీజీఎంలు, ఏజీఎంలు పాల్గొన్నారు.

అంతర్గత రహదారులన్నీ సీసీగా మార్పు

సత్తుపల్లి రూరల్, జనవరి 5: గ్రామాల్లోని అంతర్గత రహదారులన్నింటినీ సీసీ రోడ్లుగా మారుస్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం రేజర్లలో రూ.46లక్షల సింగరేణి నిధులతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. తొలుత ఆమె రేజర్ల గుట్ట సత్తెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో పర్యటించారు. కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయ్‌కుమార్, దొడ్డా హైమావతి, జక్కుల ప్రభాకర్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దేశిరెడ్డి దామోదర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కాసర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 5 : బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ జీ శ్రీలతశ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9573859598లో సంప్రదించాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గ్రామసభలతో ప్రజల వద్దకు పాలన

రఘునాథపాలెం, జనవరి 5 : ప్రజల వద్దకు పాలన తేవాలనే సంకల్పంతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రఘునాథపాలెం మండలం సూర్యాతండా, రాంక్యాతండా గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణకు మంచి స్పందన లభిస్తోందన్నారు. అనంతరం రఘునాథపాలెంలో బీమ్లానాయక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ చేపడుతున్న డ్రాగన్‌ఫ్రూట్ సాగును పర్యవేక్షించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్, తాతా రఘురాం, అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సంక్రాంతిలోపు ఆన్‌లైన్ చేయాలి

ఖమ్మం/మామిళ్లగూడెం, జనవరి 5: ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శుక్రవారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం చాలా కీలకమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్‌లైన్‌లో భద్రపరచాలని సూచించారు. అవసరమైన కంప్యూటర్లు, వేగవంతమైన ఇంటర్‌నెట్ ఇస్తామని దరఖాస్తుల ఆన్‌లైన్‌కు ప్రభుత్వ గడువు జనవరి 17వ తేదీ వరకు ఉన్నప్పటికీ జిల్లాలో సంక్రాంతిలోపే పూర్తి చేయాలని కోరారు. సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, డీపీవో హరికిషన్, ఈడీఎం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

'దరఖాస్తులను తిరస్కరించొద్దు'

ప్రజాపాలన దరఖాస్తుల్లో ఒక్కదాన్ని కూడా తిరస్కరించొద్దని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి స్పెషల్ ఆఫీసర్స్, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీని పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సూర్యాతండా సభను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల

మోటరు కొన్నారు.. ఫోన్ పే చేయకుండా వెళ్లారు..

వైరా టౌన్, జనవరి 5: ఓ ఇద్దరు మహిళలు ఓ దుకాణానికి వెళ్లి మోటరు కొనుగోలు చేసి ఫోన్‌పే ద్వారా డబ్బు పంపకుండా వెళ్లిపోయిన ఘటన వైరాలో శుక్రవారం చోటుచేసుకుంది. దుకాణ నిర్వాహకులు, పోలీసుల కథనం ప్రకారం.. వైరాలోని మధిర రోడ్డులో ఉన్న రఘు ఎలక్ట్రికల్ దుకాణంలోకి గుర్తుతెలియని ఓ ఇద్దరు మహిళలు శుక్రవారం వచ్చారు. రూ.6200కు విద్యుత్ మోటరును కొనుగోలు చేశారు. ఇంతలో ఆ మోటరును తీసుకెళ్లేందుకు ఓ ఆటోను అద్దెకు తెప్పించుకున్నారు. ఆ మోటారును అందులోకి చేర్చారు. అయితే, ఫోన్‌పే ద్వారా సదరు నగదు పంపామని, ఆటో డ్రైవర్ తొందరపెడుతుండడంతో తాము వెళ్తున్నామని చెప్పి హడావిడిగా ఆటో ఎక్కి వెళ్లిపోయారు. వెంటనే సదరు దుకాణ యజమానురాలు తన భర్తకు ఫోన్ చేసి పిలుపించుకొని ఫోన్‌పేను పరిశీలించగా అందులో నగదు జమ కాలేదు. దీంతో దుకాణదారులు పోలీసులను ఆశ్రయించారు. అయితే, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 5 : త్రివేణి పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని వ్యవసాయ చేనేత, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు యాజమాన్యం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వీరేంద్రచౌదరి, కృష్ణ వేణి- త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభం